

# నాకూ... చదువు కావాలి

కథ

- సిహెచ్. కమల

పరీక్షా ఫలితాలు తెలుసుకోవటానికి స్కూలుకు వెళ్ళింది వర్షిణి, తన మార్కులు చూసుకుని ఆశ్చర్యపోయింది. అందరికంటే తనకే ఎక్కువ మార్కులు వచ్చినందున స్కూలులో మొదటి స్థానం వచ్చింది. బడిలో పిల్లలూ మాష్టర్లూ అందరూ ఆ రోజు ఆమెని చాలా అభినందించి పొగడ్తలతో ముంచెత్తారు. హెడ్ మాస్టార్ పిలిచి చాలా మెచ్చుకుని, ఇంతటితో చదువు మానవద్దని, ఎలాగయినా సరే ఇంకా పెద్ద చదువులు చదవమంటూ ప్రోత్సహించారు.

చిన్నప్పటి నుండీ తనకు చదువుపైన శ్రద్ధ ఎక్కువ, బాగా చదువుకుని డిగ్రీ చేసే ఉద్యోగి చెయ్యాలనే కోరిక గాఢంగా ఉంది. కానీ తమ ఉన్నది పల్లెటూరు, అక్కడ ఎలిమెంటరీ స్కూలు వరకే ఉంది. ఇంకా చదవాలంటే దగ్గరలో ఉన్న పట్టణానికి వెళ్ళి చదువుకోవాలి. చిన్నతనం నుండీ పెద్ద కుటుంబంలో పుట్టినందున చిన్న వయసు కాబట్టి ఇంతవరకూ చదవనిచ్చారు. ఇక ముందు యుక్తవయస్కురాలైతే, పరదా చాటున ఉండమంటారు కానీ పక్క ఊరికి పంపి చదివించే రకాలు కాదు. అనుకుంటూ ఇంటికి చేరుకుంది.


"అమ్మా... నేను పరీక్ష పాసయ్యానమ్మా.. స్కూలుకు ఫష్టు వచ్చాను. మార్కులు బాగానే వచ్చాయి. ఇంకా పై చదువులు చదవమని మా స్కూలు వాళ్ళందరూ చెప్పారు. మామేష్టార్లు మరీ మరీ చెప్పారు" అంది.

చాలా సంతోషం తల్లీ,,,, నీకు మార్కులు చాలా వచ్చినందుకు, కానీ మనది పల్లెటూరు [illegible] సత్సంప్రదాయమైన కుటుంబం, నిన్నిప్పుడు పట్నానికి పంపి చదివిస్తున్నానని తెలిస్తే నన్ను అందరూ ఆడిపోసుకుంటారు. బరి తెగించిపిల్ల అంటూ నిన్ను అవమానిస్తారు. నిన్ను చదివించాలనే కోరిక నాకు చాలా కాలం నుండీ ఉంది. నువ్వెంతో చురుకుగా ఉంటూ అన్నిట్లోనూ మంచి పేరు తెచ్చుకుంటుంటే, నిన్నో చదువుల తల్లిగా తీర్చిదిద్దాలని కలలుకన్నాను. ఏం లాభం? సమాజాన్ని ఎదిరించి ఏమీ చెయ్యలేము కదా"....
అంటూ పిల్లను అక్కున చేర్చుకుంది.

"తల్లి మొహంలోని విచారాన్ని కనిపెట్టిన వర్షిణి డీలా పడింది, అయినా సరే ఎలాగోలాగ ఒప్పించాలని ప్రయత్నించి అమ్మా అన్నయ్య ఎలాగూ తన స్నేహితులతో కలసి పక్క ఊరిలో ఉన్న హైస్కూలుకు వెడుతున్నాడు కదమ్మా...! వాడితో పాటూ నేను కూడా సైకిలుపై వెళ్ళి చదువుకుంటానమ్మా......" అని బతిమాలింది.

"వాడు మగపిల్లాడు, ఎలా వెళ్ళినా ఫరవాలేదు, వాడి చదువుకే డబ్బుకు కష్టంగా ఉంది. ఇంక నిన్ను కూడా చదివించాలంటే మాటలా....? పోనీ ఎలాగోలాగ చదివించాలన్నా కూడా డబ్బు చాలక ఇబ్బందిగా ఉంది. మగపిల్లాడికి చదువు చెప్పించకపోతే మన కులంలో రాణించలేరు. ఉద్యోగాలే వాళ్ళకి ఆధారం, ఆడపిల్లకయితే సాంప్రదాయాన్ని బట్టి ఆ పిల్లల పనిపాటల్ని బట్టీ చదువు లేకపోయినా పెళ్ళి చేసుకోవటానికి అంగీకరిస్తారు. నా తల్లి కదూ... నీ మనసు కష్టపెట్టటం నాకిష్టం లేదు. మన పరిస్థితుల్ని అర్ధం చేసుకుంటావు కదా అని నీకు చెపుతున్నాను" - అంది కూతుర్ని బుజ్జగిస్తూ.

ఎంతో ఆనందంగా ఇంటికి వచ్చిన వర్షిణి తల్లి మాటలకు భిన్నరాలయింది. తలవంచుకుని లోపలకు వెళ్ళిపోయింది. తనకి వచ్చిన మార్కులు లిస్టు చూసుకుంటూ దిగాలుగా మంచం మీద పడుకున్న



కూతుర్ని చూసే సరికి మణెమ్మకు హృదయం ద్రవించింది. ఆమె దగ్గరకు వెళ్ళి బుజ్జగిస్తూ బతిమాలి అన్నం తినిపించింది.

నిద్ర లేచిన వర్షిణి సాయంత్రం అన్నగారు ఇంటికి రాగానే "అన్నయ్యా... ఇవాళ మా పరీక్షా ఫలితాలు తెలిసాయి, నీ కన్నీ ఎక్కువ మార్కులే తెచ్చుకుని స్కూలుకు ఫస్టు వచ్చాను"... అంటూ మార్కులు చూపించింది.

"నువ్వే నయమే... బాగా తెలివైన దానివి కాబట్టి మంచి మార్కులు తెచ్చుకున్నావు. నిన్నింకా చదివిస్తే నన్ను మించిపోతావు" అంటూ చెల్లెల్ని మెచ్చుకున్నాడు ప్రదీప్.

"అన్నయ్యా నాకింకా చదువుకోవాలని ఉందిరా... మామేష్టార్లు కూడా చదువు మానద్దు అని గట్టిగా చెప్పారు. అమ్మేమో వద్దంటుంది. నువ్వయినా చెప్పరా... అమ్మకి నీతో పాటు సైకిలు మీద తీసుకెళ్ళి హైస్కూల్లో చదివిస్తానని, మొదట్లో నీకు కష్టంగా ఉన్నా, తరువాత నేను కూడా సైకిలు తొక్కటం నేర్చుకుని నీకు అలసట లేకుండా నిన్ను సైకిలు పై ఎక్కించుకుని తీసుకువస్తాను. ఇద్దరం కలిసి చదువుకోవచ్చు" అంటూ హుషారుగా అన్నని బతిమాలింది.

"అలాగేతే ముందు సైకిలు తుడు, మట్టి కొట్టు మూలాన దుమ్ము పట్టి పోయింది. నువ్వు రోజూ సైకిలు తుడుస్తానంటే అమ్మ వద్దన్నా కాని రోజూ నేను నేర్చుకున్నదేదో నీకు నేర్పుతాను" అంటూ ఆశ చూపించాడు.

ఇంట్లో ఎక్కడా తన చదువు ప్రసక్తి రావపోవటంతో స్కూలుకు వెళ్ళి మేష్టారుండా... మీరేమో బాగా చదువుకోమని చెప్పారు. మా అమ్మ అసలు ఒప్పుకోవట్లేదు. ఎలాగయినా చదివించమని మీరు మీ ఇంటికి వచ్చి మా అమ్మను ఒప్పించండీ... అంటూ బతిమాలింది.

"పల్లెటూరు సాంప్రదాయాలు కదా అందుకనే మీ అమ్మ ఒప్పుకోవటం లేదేమో...! అయినా నా ప్రయత్నం నేను చేస్తాను. నీలాంటి చురుకైన అమ్మాయిని చదువు మాన్పించి ఇంటిపనుల్లో ఇరికించటం నాకూ ఇష్టం లేదు, నా సాయశక్తులా నా ప్రయత్నం నేను చేస్తాను " అంటూ మణెమ్మ ఇంటికి వెళ్ళి ఆమెకి నచ్చచెప బోయాడు. "మీరు చెప్పినది బాగానే ఉంది. నాకూ దాన్ని చదివించాలనే ఉంది. ఈ మధ్య మా పరిస్థితులు మారిపోయాయి, పొలాలున్నా కాని పంటలు సరిగా పండకడబ్బుకు చాలా ఇబ్బందిగా ఉంటోంది. పెద్దపిల్ల పెళ్ళి చేసామన్న మాటే కానీ వాళ్ళ రాకపోకలకీ పెట్టు పోతలకి కొంత ఖర్చులు అవుతోంది. ఏంటో అందరూ ఆడపిల్లకి పెళ్ళి చేసేస్తే కొన్ని బారాలు తగ్గుతాయంటారు. కానీ ఇంకా రెట్టింపు అవుతాయని తెలుసుకున్నాను. అది చూసే చిన్నమ్మాయిని బాగా చదివించాలనుకుంటున్నాను. పరిస్థితులను బట్టి ఆ పిల్లకున్న అదృష్టానికి అడ్డు పడుతున్నేనేమో అనిపిస్తోది" అంటూ తన మనసులో బాధ ఆయనతో చెప్పింది.

ఆవిడ ఇచ్చిన కాఫీగ్లాసు అందుకుంటూ మీ పడుతున్న ఇక్కట్లు నాకు తెలిసినదే కదా! ఆయన పోయిన దగ్గరనుండి పాలెగాళ్ళ సాయంతో ఫలసాయం అందుకుంటూ, మాట పోల్లుకుండా జాగ్రత్తగా చేసుకుంటూ వస్తున్నారని ఊళ్ళో ఉన్న వాళ్ళందరికి మీరంటే చాలా గౌరవం ఉంది. మొదటి నుండీ మీకు బాగా తెలుసున్న వాడిని కాబట్టి ఆ పిల్ల చదువుకోసం పడే తపనని చూపి మనసొప్పక మీ దగ్గరకు వచ్చి అడిగాను. మీరు మరోలా భావించకండి" అంటూ శలవు తీసుకుని వెళ్ళిపోయాడు.

నువ్వలా అస్తమానూ చదువుతూ కూర్చుంటే ఎలా..? వంటా వార్పూ ఇంటి పనులూ బాగా చెయ్యటం నేర్చుకోకపోతే ఎలా....? రేపొద్దున్న నీకు పెళ్ళి చెయ్యాలంటే ఈ రోజుల్లో అవే ముఖ్యం అవిరావని తెలిస్తే నిన్ను పెళ్ళి చేసుకుంటానికి ఎవరూ ముందుకు రారు, అంటూ నచ్చ చెప్పింది తల్లి.

మేష్టారు చెపితే అమ్మ తప్పకుండా ఒప్పుకుంటుంది అనే ఆశతో బాటు నుండి అంతా విన్న వర్షిణి హతాశురాలయింది. ఆమె కళ్ళు శ్రావణమే ఘాల్లాగా నీరు కారుస్తుంటే తన ఆశలు అడుగంటి పోతున్నాయనే బాధతో ఏడ్చి నిద్ర కొరిగింది.

రోజూ లేవగానే శుచిగా తయారయి శ్రద్ధగా సరస్వతీ దేవికి పూజలు చేసి తనని కటాక్షించమని వేడుకునేది. అన్నయ్య చెప్పినట్లుగానే రోజూ వాడి సైకిలు శుభ్రం చేసి కారెజీ సర్ది అన్నీ అమర్చేది. రాత్రి అందరి భోజనాలు అయ్యాక ఇంటి పనుల్లో నాకు ఎబిసిడిలు రాసిచ్చేసి నువ్వు చదువుకోరా... నేను అవిదిద్దుకుంటూ కూర్చుంటాను అని అడిగేది.

" ఉండవే ఇవాళ నాకు స్కూల్లో చాలా చెప్పారు. అవన్నీ బాగా చదవాలి అంటూ తలెత్తకుండా చదువుకుంటూ కూర్చునేవాడు. తను పలక ఒళ్ళో పెట్టుకుని అలానే నిద్ర పోయేది. తన చదువు అయ్యాక చెల్లెల్ని చూసి" అయ్యో ఇక్కడే నిద్రపోయావా...? మర్చిపోయానే రేపు తప్పకుండా నేర్పుతాను".. అనేవాడు.

మర్నాడు వాడి పుస్తకాలన్నీ వెతికింది. ఇంగ్లీషు అక్షరాలు పుస్తకం దొరికితే ఆ పుస్తకాలోవి పలకపై రానుకుని బట్టీ పడదామని, ఆ పుస్తకం మటుకు దొరకలేదు. అన్నయ్యా తన చదువు ధ్యాసలో పడి చెల్లెలు సంగతి మర్చిపోయేవాడు. ఒకరోజు గురువుగారి ఇంటికి వెళ్ళి మీరు స్కూలంతటికీ పెద్దవారు కదా! మీరు బాగా చదువుకునే ఉంటారు మీకు తప్పకుండా ఇంగ్లీషు వస్తుంది. మా అమ్మని బతిమాలి వారానికోసారన్నా మీ ఇంటికి వస్తాను. నాకు చదువు నేర్పండీ" అంటూ బతిమాలింది.

ఆ పిల్లకి చదువు కావాలనే పట్టుదల ఉండటం చూసి ఆర్ద్రతతో హృదయం ద్రవించగా "పాపా మా రోజుల్లో కూడా చదువుకునే అవకాశాలు చాలా తక్కువ నేనూ నీలాగే చదువుకోవాలనుకున్నాను. కానీ ఆ అవకాశం నాకు దక్కనందువల్ల నేను ఈ చిన్న స్కూల్లో ఈ మాత్రంగా రాణించగలిగాను. నువ్వు ఒక పనిచెయ్యి. కొత్తగా సాహితీ వేత్తల కథల పుస్తకాలూ నవలలూ పెట్టారు. అదీ కాక పేపర్లు కూడా వస్తున్నాయి. రోజూ అవి తీసుకెళ్ళి ఉన్నది మర్చిపోకుండా అవన్నీ చదివి నీ తెలివి తేటల్ని వృద్ధి పరుచుకో అవకాశం వచ్చినప్పుడు మిగిలిన చదువులకి ప్రయత్నం చేద్దువుగాని" అంటూ హితభోద చేసి కొన్ని పుస్తకాలిచ్చారు.

నువ్వలా అస్తమానూ చదువుతూ కూర్చుంటే ఎలా..? వంటా వార్పూ ఇంటి పనులూ బాగా చెయ్యటం నేర్చుకోకపోతే ఎలా....? రేపొద్దున్న నీకు పెళ్ళి చెయ్యాలంటే ఈ రోజుల్లో అవే ముఖ్యం అవిరావని తెలిస్తే నిన్ను పెళ్ళి చేసుకుంటానికి ఎవరూ ముందుకు రారు, అంటూ నచ్చ చెప్పింది తల్లి. తల్లికీ పనుల్లో సాయి చేసినట్లుగా ఉంటుందిని భావించి అమ్మని కూర్చోమని తనే మడిగా వంట చెయ్యటం పిండి వంటలూ వగైరాల్నీ నేర్చుకుంది. పన్నెండేళ్ళకే పదిమంది వచ్చినా తడుముకోకుండా రుచిగా అన్ని రకాలు వండి పెట్టి అందరి మన్ననలూ పొందసాగింది.

ఇవన్నీ చూసిన పెద్ద కూతురు "అమ్మ.. నాకు నెల తప్పింది పిల్లాడితో చేసుకోవటం చాల కష్టంగా ఉంది చెల్లెని పంపిస్తే నాకు కాస్త పిల్లాడిని ఎత్తుకుని పనుల్లో సాయం చేస్తుంది. నువ్వు ఎప్పుడు పంపించమంటే అప్పుడే పంపిస్తాను. ఎలాగూ పురిటికి అక్కడికే వస్తాను కదా" అంటూ ఉత్తరం రాసింది.

మాతృీయ కుటుంబ వ్యవస్థ ఈ ప్రపంచమంతటా విస్తరించేదాకా, పురుషాధిక్యత ఈ సమాజంలో సమసిపోతుందనుకోవడం, కలలాంటి కల్ల!
— డొరోతీ థాంప్సన్

ఆ ఉత్తరం చూడగానే వర్షిణికి ప్రాణం లేచి వచ్చినట్లయింది. అక్కడ బావగారు హైస్కూలులో ఇంగ్లీషు మేష్టారు అందువల్ల తను బాగా నేర్చుకోవచ్చు అనుకుంటూ, అమ్మ అడగగానే అక్క దగ్గరకెళ్ళటానికి ఒప్పుకుని అక్కడికి వెళ్ళింది. తీరా అక్కడికి వెళ్ళాక ఆమెలో ఉన్న ఆశలు అణగారిపోయాయి. ఇంట్లో పని చెయ్యటం పిల్లాడినెత్తుకుని ఆడించటం. ఆ పిల్లాడు బొద్దుగా లావుగా ఉన్నందున ఎత్తుకోలేక కింద కూర్చోపెడితే, బయ్యమంటూ ఏడ్చి తల నేలకేసి కొట్టుకునేవాడు. వెంటనే అక్క "వెధవ కానా.... ఎంతసేపు ఎత్తుకోవాలిరా.. అలా ఏడిచావంటే నేల నేసి తొక్కుతాను. అంటూ కాలుపైకెత్తేది. వాణ్నెక్కడ కొడుతుందో అనే భయంతో వెంటనే వాణ్ణి చంకనేసుకుని రోడ్డు మీదకు తీసుకువెళ్ళేది.

"అక్కా! బావతో పాటూ నేనూ స్కూలుకు వెళ్ళి చదువుకుంటాను, నాఈడు పిల్లలందరూ వెళ్ళి చదువుకుంటూంటే నాకు చదువుకోవాలని ఉంది. నీకు ఇంటి పనంతా చేసేసి వెళ్ళి, తిరిగి వచ్చాక మళ్ళీ మిగిలిన పనులు చేసే వాడిని ఆడిస్తాను"- "నిన్ను ఇంటి పని చేసి పిల్లాడిని ఎత్తుకోవటానికి తీసుకువచ్చాను కానీ చదువుకోవటానికి కాదు" అని కేకలేసేది.

"బావా.. నువ్వు పిల్లలకి ట్యూషను చెపుతున్నావు కదా... నాకు కూడా ఆపిల్లలతో పాటే చదువు నేర్పుతావా...? అని అడుగితే అందుకాయన నీకెందుకే అమ్మాయివి చదువూ... హాయిగా వంటలు బాగా నేర్చుకో మొన్న నువ్వు వండిన బీరకాయ కూర చాలా రుచిగా ఉంది. అంతానేనొక్కడినే తినాలనిపించింది. ఇంక బొబ్బట్లు సంగతం టావా...? ఆ రోజు వేడి వేడిగా తిన్నా మర్నాడు ఇంకా రుచిగా ఉండి, ఇంకో రెండు శేర్లు పప్పుకొని చేయించుకోవాలనిపించింది. నిన్ను కట్టుకునే వాడెవరో కానీ సుష్టుగా తింటూ చాలా సుఖపడతాడు" అంటూ నచ్చచెప్పాడు.

ఇంకేం చెయ్యలేక పిల్లాడే లోకం లా బ్రతికి వాడిని ప్రాణంతో సమానంగా చూసుకుంటూ, అక్క బావా కలసి అన్నం తింటుంటే తను పిల్లాడిని ఎత్తుకు బుజ్జగిస్తూ, ఆకాశంలో చందమామనూ చెట్ల మీద పక్షులనూ చూపిస్తూ వాడికి అన్నం తినిపించి, తరువాత తను తిని ఇల్లు శుభ్రం చేసి పిల్లాడిని పక్కలో వేసుకుని పడుకునేది.

ఏం అన్నా కానీ, అక్క అంటే తనక ప్రాణం. ఆ పిల్లలంటే మరీ ప్రాణం అలాగే తన పెళ్ళయ్యేలోగా అక్కకి నాలుగు పురుళ్ళకీ చాకిరీ చేసింది. తన చదువు మాత్రం ముందుకు సాగలేదు". ఎక్కడ వేసిన గొంగళీ అక్కడే అన్నట్లుగా యుక్తవయస్సు వచ్చాక అమ్మ పెళ్ళి ప్రయత్నాలు చెయ్యటం మొదలు పెట్టింది. అన్నయ్య తను చదువు పూర్తి చేసుకుని సంపాదనలో పడ్డాడు. పెళ్ళి పేరు చెప్పగానే "అమ్మా అన్నయ్యదూరాన ఉన్నాడు. నేను అక్క ఇంటికి వెళ్ళినా, అప్పుడు అన్నయ్య నీకు తోడు ఉండేవాడు. ఇప్పుడు నేను పెళ్ళి చేసుకు వెళ్ళి పోతే నువ్వు ఒక్కదానివే ఉండాలి. రోజులు మారాయి కదా...? మన ఊళ్ళో కూడా హైస్కూలు వచ్చింది. స్కూలుకు వెళ్ళకుండా ఇంట్లోనే ఉండి చదువుకుని పరీక్షలు రాసి పాసవుతాను. ముందు అన్నయ్యకు పెళ్ళి చెయ్యి. నీకు కొడుకూ కోడలు తోడుగా వచ్చాక నేను తరువాత పెళ్ళి చేసుకుని వెడతాను. నాకోరికా తీరుతుంది. నీ కోరికా తీరుతుంది. ఇలా చెయ్యమ్మా" అంది.

"సరేలే అప్పటికి నీ వయసు ముదిరితే ఎవరూ పెళ్ళి చేసుకోవటానికి ముందుకు రారు. ఎందుకు పెళ్ళి కాలేదో అంటూ వంద వంకలు పెడతారు. ఇప్పుడు చాలా మంది నిన్ను పెళ్ళి చేసుకోవటానికి ముందుకు వస్తున్నారు. ఇప్పుడు నువ్వు కాదంటే మా పరువు పోతుంది" - అంటూ బతిమాలి పెళ్ళికి ఒప్పించింది.

చదువుతల్లిని ఎంత బ్రతమాలి వేడుకుని పూజలు చేసినా ఆ తల్లి కటాక్ష వీక్షణాలు తనపై ప్రసరించనందున, తనకా అదృష్టం లేదనుకుని పెళ్ళికి ఒప్పుకుంది. భర్తయినా చదివిస్తాడేమో అనే ఆశతో.

కట్నకానుక లిచ్చి మగపెళ్ళివారి గొంతెమ్మ కోరికలన్నీ తీర్చి ఆడంబరంగా పెళ్ళి చేశారు. తన వాళ్ళు అన్నీ అయ్యాక చదువు మీద భ్రమ తీరక వాగ్దేవినీ వాణీ దేవినీ అనేక విధాలుగా సరస్వతి ప్రార్థనలు చేస్తూ ఆమెకున్న చదువు మీద ఉన్న కాంక్షను భర్త ద్వారా అయినా తీర్చుకోవాలనే కాంక్షతో మొదటి రాత్రి భర్త దగ్గర చేరి తన అనునయ వాక్యాలతో మనుసులో ఉన్న మాటను బయట

"మనబ్బాయితో పాటూ నన్నూ స్కూల్లో చిన్న టీచరుగా చేరమన్నారండీ... వాడితో పాటు వెళ్ళి వాణ్ని జాగ్రత్తగా కనిపెట్టుకుంటూ ఉంటే పిల్లాడ్ని ఎవరయినా ఎత్తుకుపోతారేమో అనే బాధ ఉండదు. దగ్గరుండి వాణ్ని బాగా చదువుకుని ఆటపాటల్లో ఫస్టు వచ్చేలా చేసుకోవచ్చు"

పెట్టింది. ఆమె అందచందాలను ఆస్వాదిస్తూ, "దీనికింత తపన ఎందుకు? తప్పకుండా చదువుకుందువుగాని, చిన్న వయసే కదా ఈకు, ముందు ముందు ఎన్నో పెద్ద చదువులు చదివే అవకాశం ఉంది నీకు, తప్పకుండా నెరవేర్చుకుందువుగాని"- అంటూ ఆమెను సముదాయించి ఆనందపరిష్వంగంలో ముంచెత్తాడు.

తన కోరిక తీరుతుందనే తాపత్రయంతో ఆయన వచ్చే సరికి పనంతా ముగించుకుని ప్రసన్న వదనంతో భర్తకోసం ఎదురుచూస్తునే కూర్చునేది. ఆయన ఆఫీసులో పని చేసి అలసిపోయి రాత్రి ఆలస్యంగా వచ్చి భోజనం చేసి సుఖంగా నిద్ర పోయేవాడు. అలసి వచ్చిన ఆయన ముఖారవిందాన్ని చూసి, ఆయన్ని శ్రమ పెట్టడం ఇష్టం లేక, తనకి దొరికిన పుస్తకాలన్నీ చదివి తన తెలివితేటలను విస్తృత పరుచుకుంది. అలా కొన్నేళ్ళు గడిచేసరికి బాబు పుట్టడం వాడిని కాన్వెంటులో చేర్చే సమయం వచ్చింది. ఓ మంచి రోజు చూసి పిల్లాడికి కాన్వెంటులో చేర్పించారు. వెంటనే ఆమెకో ఆలోచన వచ్చింది. పగలంతా ఇంట్లో ఖాళీగా కూర్చునే కంటే, ఆయనెలాగా ఆఫీసుకు వెడతారు కాబట్టి తనూ పని తర్వగా తెములుచ్చుకుని బాబుతో పాటు స్కూలుకు వెడితే, అక్కడ ఏ ఆయాగానో చేరి పిల్లలు నేర్చుకునేవే తనూ నేర్చుకుని నెమ్మదిగా పరీక్షలను కట్టి పాసవవచ్చు. అనే ఉద్దేశ్యంతో ఆ స్కూలు యాజమాన్యం' వారిని బతిమాలి తనకున్న విజ్ఞానాన్ని ప్రదర్శించి, అందులో ఆయాగా చేరిపోయింది. తనకే సర్టిఫికెట్లు లేనందున.

"మనబ్బాయితో పాటూ నన్నూ స్కూల్లో చిన్న టీచరుగా చేరమన్నారండీ... వాడితో పాటు వెళ్ళి వాణ్ని జాగ్రత్తగా కనిపెట్టుకుంటూ ఉంటే పిల్లాడ్ని ఎవరయినా ఎత్తుకుపోతారేమో అనే బాధ ఉండదు. దగ్గరుండి వాణ్ని బాగా చదువుకుని ఆటపాటల్లో ఫస్టు వచ్చేలా చేసుకోవచ్చు" అంటూ భర్తకి నచ్చ చెప్పింది. అలాగే బాబు వెళ్ళి వస్తూ తనూ చదువుకుని పరీక్షలు పాసై అందులోనే చిన్నటీచరుగా ఉద్యోగం సంపాదించి కొడుకుతో పాటు తూ టెన్త్ క్లాసు పరీక్ష రాసి మొదటి స్థానంలో పాసయి, అందరి మన్ననలూ పొంది చిన్న తనం నుండీ తనలో నిద్రాణమై ఉన్న కోరికను తీర్చుకుని, పురి విప్పిన నెమలిలా చాలా సంతృప్తి చెందింది వర్షిణి.

మన సమాజంలో, స్త్రీలని అణిచివేసే వాళ్లతోనే ఆమె సహనంతోనో, అసహాయతతోనో, సహజీవనం సాగించాల్సిన దుస్థితి, ఈ నవనాగరిక సమాజంలో కూడా తొలగిపోలేదు.

— ఎల్విన్ కన్నింగ్ హామ్